ఇంటర్మీడియట్ (ఎ పి ఒ ఎస్ ఎస్)
జులై 2018

రిజిస్ట్రేషన్ నం :....................................

# తెలుగు

సమయం : 3 గంటలు　　　　గరిష్ఠ మార్కులు : 100

**సూచనలు :** 1) ఈ ప్రశ్న పత్రంలో **ఐదు** విభాగాలున్నాయి.
2) కొన్ని విభాగాల్లోని ప్రశ్నలలో ఎంపిక చేసుకొన్న వాటికే సమాధానం రాయవచ్చు.
3) ఆయా ప్రశ్నలకు రాయాల్సిన సమాధానాలకు విధించిన **పరిమితులను** దృష్టియందుంచుకోండి.
4) సమాధానాలను **దోషరహితంగా** అందంగా రాయండి.
5) ప్రశ్నా పత్రాన్ని **ఒకటికి** రెండు మార్లు చదవండి.
6) ప్రశ్నలకు సమాధానాలు రాసిన తరువాత **ఒకసారి** సరిచూసుకోండి.

## విభాగం – I

I. A) క్రింది పద్యాల్లో **ఒక** దానికి ప్రతిపదార్థం రాయండి. **(4 మార్కులు)**

చ) నుతజల పూరితంబులగు నూతులు నూటికంటె సూనృత
వ్రత ! యొకబావి మేలుమఱి బావులు నూటికంటె నొక్కస
త్క్రతువదిమేలు తత్క్రతు శతంబున కంటె సుతుండు మేలు
తత్సుత శతకంబు కంటె నొకసూనృత వాక్యము మేలు సూడగన్.

లేదా

ఉ) లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె బ్రాణంబులున్
ఠావుల్ దప్పెను మూర్ఛవచ్చెదనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవె తప్పని తఃపరంబెఱుగ మన్నింపందగున్ దీనునిన్
రావే యీశ్వర ! కావవే వరద ! సంరక్షింపు భద్రాత్మకా !

B) కింది గేయ పాదాలలో **ఒక** దానికి భావం రాయండి. **(2 మార్కులు)**

ఆనాటి పౌరుషాలానాటి విక్రమా
లానాటి వైభవా లానాటి సంస్కృతు
లీనాటికీ చరితలో – పలనాడు
విరచించె బంగారులో ॥

లేదా

సైలు నదీ నాగరికతలో
సామాన్యుని జీవన మెట్టిది ?
తాజ్‌మహల్ నిర్మాణానికి
రాళ్ళెత్తిన కూలీలెవ్వరు

II. A) ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని **రెండింటికి** ఇరవై పంక్తులకు **మించని** సమాధానములు రాయండి. **(2×5=10 మార్కులు)**

1) శరదృతువును రాయలు వర్ణించిన విధమెట్టిది ?
2) శిల్పి పద్య భాగ సారాంశాన్ని రాయండి.
3) దండాలు దండాలు భరతమాత గీతం రాసిన కవుల గూర్చి రాయండి.
4) దాశరథి గారి 'ప్రశ్న' గేయ సారాంశాన్ని మీ సొంతమాటల్లో చెప్పండి.

B) ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని **రెండింటికి** ఇరవై పంక్తులకు **మించని** సమాధానములు రాయండి. **(2×5=10 మార్కులు)**

1) శాస్త్రీయ, వైజ్ఞానిక, సాహిత్య వ్యాసాలను పోల్చండి.
2) సామెతలు తెలుగు భాషకు ఆభరణాలు–వివరించండి.
3) జానపద సాహిత్యంలోని గేయాల లక్షణాలను తెలుపుతూ, కథా గేయాలలోని రకాలను రాయండి.
4) తెలుగుదేశాన్ని ఏలిన రాజులను గురించి వ్రాయండి.

III. A) క్రింది ప్రశ్నలలో ఏవేని **మూడింటికి** ఐదు పంక్తులకు **మించని** సమాధానములు రాయండి. **(3×2=6 మార్కులు)**

1) అనువాదకుడి అర్హతలు ఏమిటి ?
2) తెలుగులో వచన సాహిత్య ప్రక్రియలను పేర్కొని వాటి ప్రారంభకులను గురించి వ్రాయండి.
3) జాతీయం ప్రత్యేకతను తెల్పండి.
4) పలనాటి సీమలోని వీరవనితలను గూర్చి రాయండి.
5) 'కాల్చినప్పుడే గదా ఉక్కు గట్టిపడేది' అనే అబ్రహం లింకన్ మాటలోని అర్థం వివరించండి.

B) క్రింది ప్రశ్నలలో ఏవేని **మూడింటికి ఐదు** పంక్తులకు **మించని** సమాధానములు రాయండి. **(3×2=6 మార్కులు)**

1) కాపుబిడ్డ కావ్యంలోని ముఖ్య భావన ఏమిటి ?
2) సంకీర్తన అంటే ఏమిటి ?
3) దాశరథి ఏ విధమైన సామాజిక పరిణామాన్ని ఆశించాడు ?
4) పోటీపడి కాటులాడ కవితలో భావాన్ని రాయండి.
5) స్త్రీ చైతన్య సాహిత్యం రావడానికి గల నేపథ్యం తెలపండి.

IV. A) క్రింది ప్రశ్నలలో ఒక దానికి **ఇరవై పంక్తులకు** మించని సమాధానం రాయండి. **(1×5=5 మార్కులు)**

1) తెలుగు సాహిత్యంలో ఆత్మకథల ఆవిర్భావ విశేషాలను వివరించండి.

2) మహాత్ముడు తన ఆత్మకథను రాస్తూ చేసిన ప్రస్తావన వివరించండి.

B) క్రింది ప్రశ్నలలో **ఒక** దానికి **ఐదు** పంక్తులకు **మించని** సమాధానములు రాయండి. **(1×2=2 మార్కులు)**

1) గాంధీజీ తన ఆత్మకథలో మానవాళికి క్షేమకరాలు ఏవని భావించాడు ?

2) 'హరిశ్చంద్ర' నాటకం గాంధీజీపై ఎటువంటి ప్రభావాన్ని చూపించింది ?

## విభాగం – II

V. A) క్రింది కవులలో ఒకరి గురించి **ఐదు** పంక్తులకు **మించని** సమాధానం రాయండి. **(1×2=2 మార్కులు)**

1) పోతన.

2) కాళోజీ నారాయణ రావు.

B) క్రింది రచయితలలో **ఒకరి** గురించి **ఐదు** పంక్తులు **మించని** సమాదానం రాయండి. **(1×2=2 మార్కులు)**

1) ఉన్నవ లక్ష్మీనారాయణ

2) శ్రీపాద సుబ్రమణ్య శాస్త్రి

C) క్రింది పద్య పాఠ నేపథ్యాలలో **ఒక** దానికి **ఐదు** పంక్తులకు **మించని** సమాధానం రాయండి. **(1×2=2 మార్కులు)**

1) భావ కవిత్వం

2) చిగిర్చే చెట్టు

D) క్రింది గద్య ప్రక్రియలలో **ఒక** దానికి **ఐదు** పంక్తులకు **మించని** సమాధానం రాయండి. **(1×2=2 మార్కులు)**

1) కథానిక

2) నాటకము

VI. క్రింది వాక్యాలలో ఏవేని **రెండింటికి** సందర్భం రాసి వివరించండి. **(2×2=4 మార్కులు)**

1) ఇది నిజము నమ్ముముర్వీ తనయా.

2) తల్లియున్న విషంబు త్రావనేలిచ్చు.

3) కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా

4) దిగిరాను దిగిరాను దివినుండి భువికి

## విభాగం – III

VII. A) క్రింది వానిలో ఏదేని **ఒక** అంశంపై లేఖ రాయండి. **(1×6=6 మార్కులు)**

1) 'క్రిస్టమస్' పండుగను గురించి స్నేహితునికి లేఖ ?

**లేదా**

2) కాలుష్య నియంత్రణ గురించి సంబంధిత అధికారికి లేఖ.

**లేదా**

3) ఉద్యోగం కోసం కలెక్టరుకి లేఖ.

B) క్రింది వానిలో ఏదేని **ఒక** అంశముపై **ఇరవై పంక్తులకు** మించని వ్యాసం రాయండి. **(1×6=6 మార్కులు)**

1) ఆధునిక జీవితంలో సాంకేతిక విజ్ఞానం
2) నిరుద్యోగ సమస్య
3) పర్యావరణ పరిరక్షణ.

VIII. A) క్రింది పేరాను సంక్షిప్తీకరించండి. **(1×2=2 మార్కులు)**

కళయనగా సౌందర్యము మనస్సునకు ఆనందమును కలిగించు ధర్మమే సౌందర్యముగల వస్తువు కూడా కళయనబడును. భారతీయులు అరవైనాలుగు కళలను పరిగణించియున్నారు. వాటికే చతుష్షష్టి కళలు అని పేరు. వానిలో వంట, వడ్రంగం మాలాకరణం, చదరంగం, రంగవల్లులు తీర్చుట మొదలగునవి ఎన్నో కలవు. ఇవన్నీ మనస్సుకు అంతో ఇంతో ఆనందాన్ని కలిగిస్తాయి. సృష్టిలోనున్న సుందర వస్తువులతో తృప్తిపడక మానవుడు తాను నిర్మించుకొను వస్తువులందు కూడ సౌందర్యమును ప్రకాశింపచేయు ప్రయత్నము చేయును. అట్టి వస్తువులు నిత్య కృత్యములకు ఉపయోగపడుటయే కాక ఆనందమును కూడా కలిగించును. వీనిలో కొన్ని చేతిపనులనియు, కొన్ని కళలు ప్రత్యేకముగా లలిత కళలనియూ వ్యవహరింపబడుచున్నవి.

B) క్రింది పేరాను **తెలుగులోనికి** అనువదించండి. **(1×2=2 మార్కులు)**

Many cities in the world have a serious problem pollution. The air is dirty. The water is dirty. The roads are dirty. Heavy traffic on roads causes pollution. The smoke that causes out of factory Chimneys makes the air poisonous. Vehicles release gases that pollute the air.

C) క్రింది పద్యం చదవండి. ఆ తర్వాత ఇచ్చిన ప్రశ్నలకు **ఒక్కో** వాక్యంలో సమాధానం రాయండి. **(4×½=2 మార్కులు)**

వేరు పురుగు చేరి వృక్షంబు జెరచును
చీడపురుగు చేరి చెట్టు జెరచు
కుత్సితుండు చేరి గుణవంతుజెరచురా
విశ్వదాభిరామ వినురవేమ.

1) వృక్షము దేనిచేత పాడు చేయబడుతుంది ?
2) చీడపురుగు దేనిని పాడు చేస్తుంది ?
3) గుణవంతుడు ఎవరి వలన పాడు చేయబడతాడు ?
4) ఈ పద్యము ఏ పాఠంలోనిది ? కవి ఎవరు ?

D) క్రింది పేరాను చదవండి. ఆతరువాత ఇచ్చిన ప్రశ్నలకు **ఒక్కో** వాక్యంలో సమాధానం రాయండి. **(4×½=2 మార్కులు)**

గిరిజన జాతి అతి ప్రాచీనమైనది పురాణాల్లో, ఇతిహాసాల్లో ఈ విషయ ప్రస్తావన ఉంది. సంస్కృత, తెలుగు కావ్యాల్లో కవులు సందర్భానుగుణంగా గిరిజనులను వర్ణించారు. ప్రబంధాలలో గిరిజనుల ప్రస్తావన విపులంగా కనిపిస్తుంది. మన ఇతిహాస, పురాణాలైన రామాయణంలో గుహుడు, శబరి, భారతంలో ఏకలవ్యుడు మొదలైనవాళ్ళ ప్రస్తావన ఉంది. కవుల కావ్యాల్లో ఉపయోగించిన శబర, పుళింద, కిరాత, నిశాద, లుబ్ధ, బోయ, ఎఱుక, చెంచు, భిల్ల, కోయ, వ్యాధ మొదలైన శబ్దాలు గిరిజనులకు పర్యాయ పదాలుగా కనిపిస్తాయి. వాల్మీకి, ఏకలవ్యుడు, గుహుడు, శబరి మొదలైన వాళ్ళు గిరిజనులే. కిరాతుడే వాల్మీకియై రామాయణాన్ని సంస్కృతంలో రాశాడు. కవి కోకిలయై భారతీయ సంస్కృతికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు సంపాదించి పెట్టాడు. ఏకలవ్యుడు పట్టుదలకు ప్రతీక. ద్రోణునికి పరోక్ష శిష్యుడు. భక్తి శ్రద్ధలతో విలువిద్యను అభ్యసించాడు. గురుభక్తిని ప్రదర్శించి సాటిలేని వీరుడనిపించుకున్నాడు. ఇక గిరిజనుల నిర్మల భక్తికి నిదర్శనం శబరి. ఆమె భక్తి పారవశ్యంలో మునిగి ఎంగిలి పండ్లను పెట్టి శ్రీరాముని అనుగ్రహాన్ని పొందింది.

1) పురాణాల్లో ఇతిహాసాల్లో ప్రస్తావన గల జాతి ఏది ?
2) 'గిరిజనులు' అనే పదానికి పర్యాయ పదాలుగా ఉపయోగిస్తున్న పదాలేవి ?
3) ఎంగిలి పండ్లను శ్రీరామునికి పెట్టి అనుగ్రహాన్ని పొందినదెవరు ?
4) ఇతిహాస, పురాణాల్లో ప్రస్తావించబడిన పాత్రలేవి ?

## విభాగం – IV

IX. A) క్రింది సంధి పదాలలో **ఒక** దానికి సంధిని విడదీసి రాయండి. **(1 మార్కు)**

1) ధరాధిపతులు
2) భరతోర్వి

B) క్రింది పదాలలో **ఒక**దాన్ని కలిపి రాయండి. **(1 మార్కు)**

1) ఏమి + అంటివి
2) గొడ్డు + ఆవు

C) క్రింది సమాస పదాలలో **ఒక** దానికి విగ్రహ వాక్యం రాయండి. **(1 మార్కు)**

1) పసుపు కుంకాలు
2) పుష్పజాతి

D) క్రింది విగ్రహ వాక్యాలలో **ఒక** దానిని సమాసంగా కూర్చండి. **(1 మార్కు)**

1) దుఃఖమనే సముద్రం
2) భారతదేశము అనే పేరుగల దేశము.

E) క్రింది పదాలలో **ఒక** దానికి వ్యుత్పత్త్యర్థం రాయండి. **(1 మార్కు)**

1) దర్శనం
2) భూమిజ

F) క్రింది పదాలలో **ఒక** దానికి **రెండు** పర్యాయ పదాలు రాయండి. **(1 మార్కు)**

1) సీత
2) పర్వతము

G) క్రింది పదాలలో **ఒక** దానికి నానార్థాలు రాయండి. **(1 మార్కు)**

1) వర్ణం
2) కలిమి

H) క్రింది పదాలలో **ఒక** దానికి **ప్రకృతి** లేదా **వికృతి** రూపం రాయండి. **(1 మార్కు)**

1) పక్షి
2) భక్తి

I) క్రింది రెండు సామాన్య వాక్యాలను కలిపి ఒక **సంశ్లిష్ట** వాక్యంగా రాయండి. **(1 మార్కు)**

1) బాబు ఏడ్చాడు
2) బాబు నిద్రపోయాడు

J) క్రింది సామాన్య వాక్యాలను కలిపి **సంయుక్త** వాక్యంగా రాయండి. **(1 మార్కు)**

1) రాము, గోపి పెళ్ళి పనుల మీద బజారుకి వెళ్ళారు.
2) రాము, గోపి బట్టలు కొన్నారు.

K) క్రింది ప్రత్యక్ష అనుకరణ వాక్యాన్ని పరోక్ష **అనుకరణంలోకి** మార్చి రాయండి. **(1 మార్కు)**

'రాముడు నేను వస్తాను' అన్నాడు.

L) క్రింది కర్మణి వాక్యాన్ని **కర్తరి** వాక్యంగా మార్చి రాయండి. **(1 మార్కు)**

హనుమంతుని చేత సంజీవని పర్వతం తీసుకురాబడింది.

M) క్రింది క్రియా రూపాలకు ఒక్కో ఉదాహరణ ఇవ్వండి. **(1 మార్కు)**

1) శత్రర్థకం.
2) క్త్వార్థం

N) క్రింది పద్యపాదానికి **గణ** విభజన చేసి ఆ పద్యం లక్షణం చెప్పండి. **(2 మార్కులు)**

ఇచ్చిన జూచి రామధరణీశ్వరు ముద్రికగా నెఱింగి తా

O) క్రింది వాక్యంలోని **అలంకారం** ఏమిటో తెలిపి, దాని లక్షణం రాయండి. **(2 మార్కులు)**

కమలాక్షు నర్చించు కరములు కరములు

P) క్రింది జాతీయాలలో ఏవేని **రెండింటిని** సొంత వాక్యాలలో ఉపయోగించండి. **(2 మార్కులు)**

1) మూడు పువ్వులు ఆరు కాయలు.
2) నూకలు చెల్లు
3) దశమగ్రహం
4) పుత్రశోకం

## విభాగం – V

X. క్రింది ప్రశ్నలకు **నాలుగేసి** సమాధానాలున్నాయి. వాటిలో **ఒకటి** మాత్రమే సరియైనది. ఆ **సరియైన** సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని ప్రక్కనున్న **కుండలి**లో రాయండి. **(4×1=4 మార్కులు)**

1) 'పలనాడు వెలలేని మాగాణి రా !' అని చెప్పిన కవి ఎవరు ?

అ) పులుపుల వెంకట శివయ్య
ఆ) శ్రీశ్రీ
ఇ) గుఱ్ఱం జాషువా
ఈ) నండూరి సుబ్బారావు

2) వాడుక భాష ఉద్యమ కర్త

అ) కందుకూరి
ఆ) రాయప్రోలు సుబ్బారావు
ఇ) గురజాడ
ఈ) గిడుగు వెంకటరామ్మూర్తి

3) చిగిర్చే చెట్టుకి ఏది ఆదర్శం ?

అ) ఆకాశంలో సూర్యుడు
ఆ) ఎగిరే పిట్ట
ఇ) పాడేపాట
ఈ) నక్షత్రం

4) దూరాన్ని చెప్పటానికి కవయిత్రి ఉపయోగించిన చిన్నప్పటి ఆటపేరు ?

అ) వీరివీరి గుమ్మడిపండు
ఆ) దొంగా పోలీసు
ఇ) ఎంతెంత దూరం
ఈ) పచ్చాకు బీరాకు